

# కెరటాలు

అనురూపాంశి మృగశిర

సాయంత్రం ఆరయినట్లుగా మునిసిపల్ సైరన్ కూత పెట్టింది. సావిత్రి వంట ముగించుకొని, కొత్త ముఖం కడుక్కొని, తలదువ్వి బొట్టు పెట్టుకొని, ఉన్నంతలో కాస్త మంచి చీరకట్టుకొని చంటాడ్ని ఎత్తుకొని వీధి గుమ్మంలో నుంచుంది. ఆఫీసుల నుంచి ఒక్కొక్కరే యిళ్లు చేరుకుంటున్నారు. గూటి ముఖాలు పట్టిన పక్షుల్లా కొందరు సైకిళ్ళ మీద వస్తున్నారు, మరి కొందరు స్కూటర్ల మీద వస్తూంటే, కొందరు దుమ్ముపడిన కళ్లనులుపుకుంటూ నడిచే యిళ్ళు చేరుకుంటున్నారు. వారి వారి ఉద్యోగపు హోదాలనుబట్టి. సైరను గొట్టం తన పని ముగించుకుని మూగ పోయింది. సావిత్రి నిట్టూర్చింది. పెద్దవాడు ఆడుకోడానికి వెళ్ళాడు. రెండవ వాడు లెక్కలు మేష్టారిచ్చిన హోంవర్కు చేస్తూ రాక తంటాలుపడూ, తన క్కూడా అన్నయ్య లాగా ఆడుకునే అవకాశం లేక పోయినందుకు, అవకాశాన్ని హోంవర్కు యిచ్చి పాడు చేసినందుకు లెక్కలు మేష్టార్ని, బుక్కాం సరు సరిగా వేసివావరని (వాడి ఉద్దేశ్యంలో) వట్టి షర్స్వవి, వరసగా తిట్టుకుంటూ వీధిలోకి చూస్తున్నాడు. మూడవదీ ఆడపిల్లలలో పెద్దదియైన రమ పక్కింటి సుధతో ఆడుకుంటానని వెళ్ళింది.

సైకిల్ బెల్ చప్పుడైతే, శంకరం వచ్చాడేమోనని ఆతృతగా చూసింది సావిత్రి శంకరంకాదు. ఎదురింటి సీత భర్త మోహనరావు ఎక్కౌంట్స్ ఆఫీసులో సూపరింటెండెంట్. భర్త చేతిలోంచి టిఫిన్ కారియర్ అందుకుంటూ వయ్యారంగా నవ్వింది సీత, భర్తముఖంలోకి చూస్తూ మోహన్ జేబులోంచి మల్లెల చెండుతీసి అక్కడికక్కడే భార్య తలలో తురిమి తన్మయుడై వెల్లడిచేసుకున్నాడు. ఏదైనా సినిమా ప్రోగ్రామ్వుందేమో, చక్కగా ముస్తాబైంది సీత. సీతనుచూస్తుంటే. గాఢంగా ముద్దుబెట్టుకుని "డెల్లీ!" అని పిలవాలనిపించింది సావిత్రికి. అంతలోనే స్త్రీ సహజమైన యీర్ష్య ముంచుకొచ్చింది. అసలు సీత ఎప్పుడూ చక్కగా ముస్తాబయ్యే వుంటుంది మడత నలగని ఖరీదైన చీరలతో మల్లెపువ్వులా.

సావిత్రి నిట్టూర్చింది తనకూడా జీవితాన్ని మల్లెలపాన్పులా, మబ్బులులేని వెన్నెలరాత్రిలా ఊహించుకుంది. ఎన్నోకలలు కన్నది. ఆశల సౌధాలు ఏన్నో అలనాటి ఊహాలోకాలలో చిత్రించుకొని చకితురాలై తన ఊహాల ఊయలలో ఊగి విహరించేది. కాని అనుకోనివిధంగా పరిస్థితులు మారిపోయి. తండ్రి వ్యాపారానికి తీరనినష్టం రావడంవల్ల. ఆ బెంగతో తనతండ్రిచనిపోవడంతో తనకు శంకరంతో పెళ్లి తప్పలేదు

శంకరం రెవిన్యూ డిపార్ట్మెంట్లో చిన్న ఉద్యోగి. నెలకు రెండువందల రూపాయలు జీతం వస్తాడు. కాని ఏంలాభం? అందులో వందరూపాయలు తల్లిదండ్రులకు ఎం వో. చేస్తాడు అది అతని బాధ్యత. పెద్దకుమారుడు కావడంమూలాన. అతనికి, తరువాత ఇద్దరు తమ్ముళ్ళు ఇద్దరుచెల్లెళ్ళు వున్నారు. అతని తండ్రి. మామగారు వుద్యోగం నుండి రిటైరై ఐదారేళ్ళవుతుంది. నాకువయస్సొంది రిస్తానంటేమాత్రం వాళ్ళు వొప్పుకోయికదా. ఏదో చిన్న పెంకుటిల్లువుంది స్వగ్రామంలో. మొన్నె శంకరం పెద్దచెల్లెలి పెళ్ళిచేసాడు ఏదో వున్నంతలో. అయినా అందుకై వెయ్యిరూపాయలు అప్పు చేయవలసి వచ్చింది. అది యిప్పటికింకా తీరలేదు. ఏమిటో జీవితాలు బహువిచిత్రంగా వుంటాయి. శంకరం తమ్ముడువున్నాడు. వున్నంతలో మంచి వుద్యోగం. అయినా ఎప్పుడో మూడు నాలుగు నెలలకి వంద, రెండువందలు పంపిస్తాడు. తన భర్త మటుక్కు ఎంతకని పంపిస్తారు. ఎవరిసంసారాలు వారు చూసుకుంటున్నారు. అయినా ఈయన తన బిడ్డలసంగతి చూసుకోరే! అమధ్య తనుఒకసారి తోటికోడలు (మరిదిగారింటికి) వెళ్ళింది.

ఇల్లు చిన్నదైనా చూడముచ్చటగావుంది పిల్లలు ముగ్గురూ కడిగిన ముత్యాల్లావున్నారు. శుభ్రంగా బొద్దుగా వున్నవాళ్ళముందు తనపిల్లలు నాసిరకమే. సాయంత్రం అంతా కలిసి వూరు చూడ్డానికి బైలుదేరితే, దారి పొడుగునా అందరూ, అడగడమే, ప్రక్కన నున్న ఆయనను చూపించి ఎవరని, ఇంగ్లీషులో, మరది యీయన్ని వాళ్ళకి పరిచయం చేస్తూంటే తను భూమిలోకి కుంచించుకుపోయింది తక్కువతనంతో, ఆయన మటుకు చిరునవ్వు నవ్వుతూ మాట్లాడారు ఆ రాత్రి సినిమా హాల్లో తోడికోడలు 'సరళ' అందరితోటీ ఫ్రీగా మాట్లాడుతూ వుంటే, అందరూ తనని చూస్తూంటే తనే అందరిలో అవమానింపబడింది మనసారా

ఆ రాత్రి నిద్రరాక ప్రక్కమీద అటూ ఇటూ దొర్లసాగింది సావిత్రి ప్రక్క గదిలోంచి ప్రసాద్ మాటలు విన్పిస్తున్నాయి చిన్నగా స్పష్టంగా, మధ్య మధ్యలో సరళగొంతు మిళిత మవుతోంది. సావిత్రి ఆ మాటలు వినకూడ దనుకున్నా, ఆమెచెవులు అప్టే వినడంలో నిమగ్నమయ్యాయి.

"ఏమండీ" అది సరళ గొంతు.

"ఆ" ప్రసాద్ సమాధానం.

"మధ్యాహ్నం వస్తానని చెప్పాడు కదా! గుర్నాదం రాలేదు. అక్కడకు గాని వద్దాడా?" అంది సరళ నెమ్మదిగా

"ఆ వచ్చాడు" అన్నాడు ప్రసాద్ ముక్తసరిగా.

# పతాకగీతి

## —ఎస్. పి. రంగారావు

ఎగురవే ఎగురవే ఎదురులేదు "బంగ్లా" పతాకమా
వినువీధుల విహరింపుము వెనుకాడకు జనప్రతాపమా
కల్మష వాయువు నొదలి మమతామాధుర్యగ్రోలి
రెక్కలు చాచుకు పొమ్ముచుక్కల బారులద్రుమ్ము
"ముజీబు"ను నజరానగ నీ కిడగా నుంటిమిగాని
దానికొరకు దిగులొందకు పరచిన రెక్కలు ముడువకు
నభోతలమ్ముపై కెగరవే అభయమిచ్చుచున్నాము
దుష్టులు ముక్కనగట్టిన కష్టపుమూటలను కొరకు
నీ జిగిరెక్కలచుట్టిన బానిసదారము గరువు
రాగాలాపన జేయుచు గగనానికి సిగపూవై
నీ స్వాతంత్ర్య రథమే విధిపరుగెత్తునో పరికింపవే
రక్కసిమూకలు గోళ్ళనురక్కిన గాయములన్ని
దుశ్శాసనుడొలిచేసిన నీచుకంపు వలువలనన్ని
మా నేమందుల కొరకు ఉతికే రేవులు దొరకు
చోటిచ్చుటా తిలకించవే సర్వశక్తి సముపార్జనా
ఇరువదిన్నైదేడులునీవు ముడుచుకున్న రెక్కలుచూడు
ఉరవడి కొరవడి యుండెను నడలునేర్చు నేటికైన
హిమ నదీనదాలలోన ఒక్కసారి క్రుంకులిడి
వడిగా మొదలెట్టుము పరుగులు చూడాలి నీ నడకలు
పసివాడు ముసుగెట్టుక పాలకునేడుస్తూంటే
నడిమివాడు కడుపుమంట కాగకచస్తూంటే
ఎదిగిన పిల్లొంటిన ఈకలుపీకేస్తుంటే
ఏమమ్మా నీకసలు కదలాలని లేదా
కావురు కంపుగనున్న యిల్లంతా అలికేసి
బానిస బూజునుదులిపి శౌర్యపుదీపమునిలిపి
రత్నావళిరంగులతో లోగిట ముగ్గేసి
చంటిని జోకొట్టెబురా సంక్రాంతిని చేసుకోను.

---

"ఏంతెచ్చాడు' మాటలో ఆతృత వినవచ్చింది.

"మూడువేలైతే మరో రెండు యిచ్చుకుంటా నన్నాడు." పెద్దగా అవలింత వినవచ్చింది.

చిన్నగా సరళ విజ్ఞూర్పుకు అనుగుణంగా మంచం చిన్నగా 'కిర్రు' మంది.

'మూడువేలైతే మరో రెండు.' అర్థంకాలేదు సావిత్రికి. మరునాడు తనవూహ వచ్చేసింది.

తరువాత అదే విషయాన్ని భర్తతో సంప్రదిస్తే విశమర్చి చెప్పాడు 'లంచం" అని. మొదట్లో సావిత్రి గుండెలు గుబగుబలాడాయి ఆ మాటకి మోహనరావుకూడ అటువంటి వ్యక్తి అని తెలుసుకున్న తర్వాత ఒకనాడు గుండెలు అరచేతిలో పెట్టుకుని భర్తను కదిపింది సావిత్రి. 'మనమెందుకు పైకి రాకూడదని'. 'ఇలా కాదు పైకి రావటం ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించడం, నిజాయితీగా పనిచేసి, పై అధికారుల మెప్పు పొందాలి అని లక్ష్యసిద్ధితో సమాధానమిచ్చాడు శంకరం అదీ మంచి పద్ధతే అనుకొంది సావిత్రి. మనస్సు కుదుటపడింది, మర్లా ఆ విషయం తలంచలేదు. మర్లా మనస్సులోని కోరిక ఎదురుతిరిగింది "ఎలాగైనా గట్టిగావట్టుపట్టాలి లంచం తీసుకోమని అని అనుకొంది సావిత్రి. తాత్కాలికంగా కల్గిన కోరిక ప్రేరేపించగా.

సైకిల్‌బెల్ మ్రోతతో స్మృతిలోనికి వచ్చింది సావిత్రి. అప్రయత్నంగా శంకరం చేతిలోని టిఫిన్ కేరేజి అందుకుంది సావిత్రి, దానికి హేండిల్ లేదు. అది పెళ్ళిలో తనకు ప్రజంటేషన్‌గావచ్చిన స్టీలు కేరేజి ఎన్నోసార్లు కేరేజ్ మార్చుదామని చూశారు దంపతులు. కాని వీలు పడటంలేదు. ఏ నెలకానెలే పైసా మిగలకుండావుంది సావిత్రి ఆలోచిస్తూ లోనికి దారితీసింది, భార్య ముఖారవిందానికి అలవాటుపడిన శంకరంకూడా మాట్లాడకుండా సైకిల్ గోడ కానించి, గదిలోకి పోయి బట్టలు మార్చుకోసాగాడు

మూడవవాడు బిగ్గరగా ఏడుస్తున్నాడు ముందరి గదిలో. వాడి ఎదురుగా ఎవరో ఒకడ్ని కొడితేగాని వాడు వూరుకోడు, అది తలుచుకున్నప్పుడు. అప్పుడప్పుడు శంకరానికి నవ్వువచ్చేది ఆ నవ్వుకూడా యాతని పెదాలపై మాయమైంది గత ఐదారు సంవత్సరాలనుంచి వాడి దగ్గరకు వెళ్ళాడు శంకరం చికాకుగా. వాడు తండ్రిని చూచి మరింత బిగ్గరగా ఏడవడం మొదలెట్టాడు. రెండవవాన్ని చూపిస్తూ శంకరం వాడ్ని చితక బాదేసాడు కోపంతో.

నేనేం కావాలని కొట్టలేదు. నా లెక్కలపుస్తకం నిండా యింకు పారబోశాడు" సగం సగంయేడుస్తూ చెప్పసాగాడు రెండవవాడు. శంకరం బుక్కుకేసి చూసాడు, పుస్తకం అంతా ఖరాబు అయింది. దాని మీదకు పడి పోయివుంది యింకు సీసా. అదివిన్న కొన్న క్రొత్తసీసా. దాదాపు అంతా ఒలికిపోయింది పెద్దవాడు రెండు మూడుసార్లు పోరెడితే. కొట్టు వాడ్ని బ్రతిమాలి తెచ్చాడు. శంకరాన్కి ఒళ్ళు మండింది

మూతతీసి యెందుకు పోయావు? లెక్కల పుస్తకం మూసుకుని వెళ్ళనక్కరలేదా? అయినా పెత్తనా లెక్కువయ్యాయి" మరో రెండంటించాడు తండ్రి.

"నీవేగా పంపించావు బ్లేడు తెమ్మనమని ఇం.. పోసుకున్నాకా వెళ్తానంటే వద్దాకా నింపు కుందువు గాని వాడి కొట్టు కట్టేస్తాడు అని పంపించావు దాదాపు వాడు ఏడుస్తూనే చెప్పాడు పాపం ఇంతలో సావిత్రి కుర్రాడ్ని చంక వేసుకుని వంటిట్లోకి వెళ్ళిపోయింది. అమ్మ చంకలో వాడు చేతి కంటిన సిరాను ముఖాన్కి పులుముకుని చిలిపిగా నవ్వుతున్నాడు ఘన కార్యం చేసిన వాడిలా అన్నగారికేసి అవును తనేంపాడు. మర్నాడు ప్రొద్దుటే పని మీద ప్రక్క వూరు వెళ్ళాలని అనవసరంగా వాడ్ని కొట్టినందుకు శంకరం బాధ పడ్డాడు. వాడు కినుకుగా తండ్రికేసి చూడ సాగాడు. వాడ్ని యిప్పుడు బుజ్జగిస్తే మొండికేస్తాడు. అయినా తాను ఐదేళ్ళుగా ఎప్పుడు పిల్లల్ని బుజ్జగించాడు గనుక అందుకే తనంటె వారికి చచ్చేంత భయం.

'అయినా నీకీమధ్య వెధవ్వేషాలెక్కువైనాయి. పనిమీద పంపితే యింకు బాటిల్ లోపల పెట్టాలని తెలీదు" అన్నాడు శంకరం విసుగ్గా, పేపరు చేతిలోకి తీసుకుని ఆరు బైటకు నడుస్తూ, ఆకాశంలో నక్షత్రాలు మిల మిల మెరుస్తున్నాయి పూర్ణమి చంద్రుడు నిండుగా నవ్వుతున్నాడు, శంకరం మనస్సు కూడా ఆనందంగా వుంది. తల్లి దండ్రులు తన దగ్గరకు వచ్చేస్తున్నారు మరో రెండు రోజులలో ఇంత వయసొచ్చినా తల్లి దండ్రులు వస్తున్నారంటే తను ఎంత ఆనందం పొందుతున్నాడు. వారి సాన్నిధ్యంలో గడిచిపోయిన తన చిన్నతనపు రోజులు తల్చుకుని తాత్కాలికంగా కష్టాల్ని మర్చిపోయాడు శంకరం

'ఏమండీ భోజనం వడ్డిస్తాను వస్తారా?" లోపలినుంచి సావిత్రిపిలుపు విని, పేపరు మడచి లోనికిదారితీసాడు.

భోజనం చేస్తున్నంతసేపూ ఆమాటలు ఈ మాటలు చెబుతోంది. అన్నింటికి భర్త 'ఊ' కొడుతూనే వున్నాడు. నిజానికి తాను ఆమాటలు వినటం లేదు. తన తల్లిదండ్రులు చెల్లెళ్ళు, తమ్ముడు వస్తున్నారంటే సావిత్రి యెంతబాధ పడుతుందో యని ఆలోచిస్తున్నాడు. శంకరం అవును తన బిడ్డలకుమాత్రం సుఖంకూడా కరువవుతుందని బాధ పడుతుంది. విస్సురాలై భోజనంకూడా జేయదు

తర్వాత చెప్పవచ్చుననుకున్నాడు భార్యతో. మొదటి ఆట సినిమా విడిచిపెట్టినట్లున్నారు. రెండవ ఆటకు రిక్షాలు వేస్తున్నారు

"సావిత్రీ! మధ్యాహ్నం ఉత్తరం వచ్చింది నాన్నగారివద్దనుంచి. అక్కడ యిల్లు అద్దెకిచ్చేసి వస్తున్నారట. అక్కడ ఖర్చుఎక్కువట. ఇంటి అద్దె నెలకి వంద వస్తుందట. తమ్ముడికి ఉత్తరం వ్రాసే జాబురాలేదుట. ఏం చేద్దామంటావు" అన్నాడు భర్త భార్యమొహంలోకి చూస్తూ. ఆమెలోని భావాలను గ్రహించాలని ప్రయత్నించాడు.

"మీ యిష్టమే నాకు సమ్మతము" అంది సావిత్రి తల వంచుకుని. రెండు నీటి బిందువులు ఆమె కనుకొలకులనుండి జారి ముత్యాల్లా మెరుస్తూ చేతిలోని పేపరుమీద పడ్డాయి 'టప టప' మని శబ్దంచేస్తూ. పేపరు నీటిని పీల్చివేయడంతో అవి పెద్దవై, గుండ్రంగా తడిచేశాయి పేపర్ని. ఆ రెండు గుండ్రని ఆకృతులలో సావిత్రి ప్రతిరూపాలు కనిపించాయి శంకరానికి భిన్నవదనంతో. అవును, సావిత్రి బాధపడటంలో తప్పులేదు. తన పిల్లల భవిష్యత్తు తను చూసుకోవాలి. కాని నిస్సహాయ స్థితిలో వున్న తన తల్లిదండ్రులు, సోదరి సోదరుల సంగతి తను చూడాలి తను పెద్దవాడు. తను వారిని కష్టపెడితే, తన జన్మకి సార్థకము లేదు. ఆ లోచనలతో ఎప్పుడు నిద్ర పట్టిందో శంకరం నిద్రకొరిగాడు మెల్లగా. రాత్రంతా ఆలోచనలతో సతమతమయి ఎటూ నిర్ణయించుకోలేక తెల్లవారుఝామున నిద్రపోయింది సావిత్రి, చంటి వాడ్ని గుండెలకదుముకుని.

* * *

శంకరం తల్లిదండ్రులువచ్చి ఐదు నెలలవుతోంది. రోజురోజుకు వయస్సును పెంచుకుని ముసలివారైపోతున్న తల్లిదండ్రులవల్ల, పిల్లల చదువులవల్ల. సావిత్రి తిరిగి గర్భం ధరించడంవల్ల శంకరం ఒక్కసారిగా ఆర్థిక యిబ్బందిని తట్టుకోవలసి వచ్చింది. దాదాపు పిచ్చివాడైపోయాడు. ఒకనాడు తనభార్య చెప్పినట్టు లంచం తీసుకున్నట్లయితే. తల్చుకుంటేనే శంకరానికి రోతపుట్టింది. ఆరాత్రి తీవ్రంగా ఆలోచించసాగాడు, శంకరం కుటుంబవిషయం. భార్యకూడా ప్రోత్సహించింది. భర్తనెమ్మదిని గమనించి, సంసారం గడవడంకోసం తప్పదని. మొదట ఒప్పుకోకపోయినా. ఆలోచనలమీద తెల్లవారుఝామున తప్పనిసరిగా తీసుకోడానికి నిశ్చయించుకున్నాడు. లంచంముట్టనని ప్రమాణంచేసిన తండ్రికోసం తను ఈనాడు లంచం తీసుకోవాలి నాన్నగారికి ఆపరేషన్ చేయాలిట. రెండువందలవుతుందన్నారు డాక్టర్లు ఆ విషయం తమ్ముడికి వ్రాస్తే తాను నిస్సహాయుడనని జవాబిచ్చాడు. పరోక్షంగా లంచం తీసుకుంటే నీ సంసారం కళకళలాడుతుందని హితబోధ చేశాడు. జాబువ్రాసినందుకు సంతోషించాడు శంకరం.

మరునాడు ఆఫీసుకు బైలుదేరుతూ సగం పగిలిపోయిన బీరువాఅద్దంలో తనముఖంచూచుకున్నాడు తల దువ్వుకుంటూ. ఎందుకీరోజు స్వచ్ఛంగా లేకుండా. ఏదో మాలిన్యంతో దైన్యంతో వున్నట్లుంది. తన ఆదర్శాలకు ఆశయాలకు వీడ్కోలిచ్చి ఆఫీసుకి బైలుదేరాడు శంకరం కల్మషముతోకూడిన మనస్సుతో.

"ఎప్పుడూ ఎవరితోనూ బైటకకదలని మన శంకరం ఇవాళ బైటకు వెళ్తున్నాడు. అందులో మా రంగమార్తాండం గారితోటి" అన్నాడు దీనావదానం. ప్రక్కవారికేసిచూస్తూ అందరూ ఆశ్చర్యంగా చూడసాగారు శంకరంవెళ్ళిన గుమ్మంకేసి.

"ఎంతవారైనా లక్ష్మీదాసుడుగక తప్పదుగదా!" అన్నాడు మూలనుంచి రామకృష్ణ బైపకాలరును ఆ మూలనుంచి ఈ మూలకు విసురుగ విసిరి. అతని దృష్టిలో లంచం అనేది లక్ష్మీదేవితో సమానం.

అనుకున్నట్లుగా రంగమార్తాండం బైటకు తీశాడు ఐదు వందల్ని. శంకరం కళ్ళుమూసుకుని చేతులుచాపి, వణుకుతున్న చేతుల్లోకి చూశాడు క్షణం. తరువాత కళ్ళు తెరచి, '[illegible]' గుండెలు గట్టిపరచుకొని, చుట్టూ చూశాడు ఆఫీసు ప్యూన్ వెనుదిరిగి పోతున్నాడు.

"ప్రసాద్, అరెస్టెడ్." శంకరం రివ్వున యింటికి వచ్చాడు. బాధతో ఈ విషయాన్నితండ్రికి తెల్పాడు. తల్లిదండ్రులు ఏదో ఏదోమన్నారు. తనే బైలుదేరి వెళ్ళాడు, ప్రసాద్ వూరికి. వాడి [illegible] వచ్చాడు. అతను కొంచం పలుకుబడి వున్నవాడు. బైలు మీద విడిపించాడు. కాని ఐదువేల రూపాయలు జరిమానా కట్టవలసి వచ్చింది. ఉద్యోగంపోయింది. ఆ విషయంలో తానేమి చేయలేనన్నాడు బావమరిది. ప్రసాద్ అన్నగారి వెంట వచ్చేశాడు

ఇంటో అడుగు పెట్టగానే సావిత్రి భర్త చేతికో కవరు పెట్టింది మధ్యాహ్నం వచ్చిందని. పూర్తిగా చదివి శంకరం ఆనందంతో 'నాన్నగారూ నన్ను మైసూరుకి ప్రమోట్ చేశారు. జీతం బహుశా మూడువందలు రావచ్చు" అన్నాడు. 'బాబునాకు చాలా సంతోషంగా వుంది. అందులోనూ మన వూరికే బదిలీ అవ్వడం మన అదృష్టం. శుభం నాయనా దేముడు దయ తలచాడు" అన్నారు శంకరం తండ్రి ఆనందంలో కళ్ళుతుడుచుకుంటూ. ఆయనకు ఒక ప్రక్క దుఃఖంకూడ వుంది రెండవ కుమారుని స్థితికి. శంకరం పరిస్థితికూడా అలాగే వుంది.

ప్రసాద్ అన్నగార్ని కౌగలించుకుని అన్నయ్యా నువ్వెన్ని చెప్పినా వినలేదు. పైగా నిన్ను ప్రోత్సహించ చేశాను. ఫలితంగా నేనే పూర్తిగా నాశనమైపోయాను." అని బావురుమన్నాడు తమ్ముడు ప్రసాద్ అన్నగారి గుండెలమీద తలఆనించి తమ్ముడ్ని సముదాయించ చూసాడు గని సాధ్యపడలేదు "ఊరుకో తమ్ముడూ జరిగింది జరిగింది. ముందర మంచి భవిష్యత్తుందని ముళ్ళమీద నడవడాన్కి ఎవరిష్టపడతారు. గులాబులమీదే నడుద్దామని ప్రయత్నిస్తారుగాని, తర్వాత రానున్న ముళ్ళబాధను గుర్తించరు. లోకసహజం తమ్ముడూ వాటిని మనం ఎదుర్కోవాలి.' అన్నాడు వాత్సల్యపూరితంగా తమ్ముడి వీపు నిమురుతూ శంకరం.

ఆ రాత్రి ఆరుబైట పడుకున్నప్పుడంది సావిత్రి భర్తతో 'మనకీ సంతోషందాలు" అని. శంకరం పిచ్చిదానా! మన మనస్సు చంచలమైనది. ఆలోచనా తరంగాలను దరిచేరనియరాదు ఏ తరంగపు ఒత్తిడి బలమైనదో అటు మొగ్గుతుంది మనస్సు. అందుకే మనస్సును నిశ్చలంగా వుంచుకోవాలి దురాలోచనలను దరి రాకుండా చూసుకుంటూ. మనస్సు నెప్పుడు సత్ప్రవర్తనలో వుంచుకోవాలి. ఆ తరంగాలలో పడి కొట్టుకు పోకూడదు' అని ఆదరంతో అక్కున చేర్చుకున్నాడు భార్యను. చందమామ మబ్బులచాటు నుండి నక్షత్రాలను ప్రకాశింపచేస్తున్నాడు దేదీప్యమానంగా.

★



ఫొటో: వై. చంద్రం, హైద్రాబాద్.